www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 ఏప్రిల్ 2025

5

కోనసీమ

మూడు రోజులు తాగునీటి సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- ముమ్మిడివరం

నగర పంచాయతీ ప్రధాన వాటర్ ట్యాంక్ పైపు లైను లీకుల దృష్ట్యా మూడు రోజుల పాటు మంచి నీటి సరఫరా నిలుపు చేస్తున్నామని నగర పంచాయతీ కమిషనర్ పి.రవి వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వాటర్ ట్యాంక్ నుంచి వెళ్లే పైపు లైన్ కు జాతీయ రహదారి 216 పై విష్ణాలయం సెంటర్లో లీక్ ఏర్పడిందని ఆయన అన్నారు. దీని మరమ్మతులు చేయడానికి మూడు రోజులు పడుతుందని అన్నారు. ఈ కారణంగా ట్యాంక్ పరిధిలోని 4,5,6,17,18,19 వార్డులలోని ప్రాంతాలకు ఆదివారం సాయంత్రం నుంచి బుధవారం ఉదయం వరకు నీరు సరఫరా నిలుపు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్ సిబ్బంది కి సంబంధిత వార్డు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఎక్సైజ్‌లో అది 'మామూలే'

- ప్రతి నెలా అధికారుల వసూళ్లు..?
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు
- బెల్ట్ షాపులపై కొరవడిన నిఘా

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాలో ఉన్న అన్ని మద్యం షాపుల నుంచి ఎక్సైజ్ శాఖ అధికారులు నెల నెలా భారీగా మామూళ్లు గట్టిగానే వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం మద్యం అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులపై ఉంది. అయితే మద్యం యజమానులు ఇష్టారాజ్యంగా వ్యాపారాలు సాగించుకునేలా ఈ వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే వ్యాపారులు తమకు నచ్చినట్లుగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. 24 గంటలూ బ్రాందీ అందుబాటులో ఉండే విధంగా విక్రయాలు జరుపుతున్నారు. అంతేకాకుండా విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ వాటి ద్వారా వ్యాపారాలు జరుపుకుంటున్నారు.

కాకినాడ జిల్లాలో 155 మద్యం దుకాణాలు, 20 బార్లు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 169 షాపులు, 10 బార్లు, తూర్పు గోదావరి జిల్లాలో 154 దుకాణాలు, 19 బార్లు ఉన్నాయి. అలాగే మండలానికి ఒకటి చొప్పున నెల రోజుల క్రితం బీసి సామాజికవర్గాలకు ప్రత్యేకంగా కేటాయించిన షాపులు కూడా అందుబాటులోకి వచ్చాయి. నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకూ మాత్రమే షాపులు తెరచి ఉంచాలి. కానీ పలు దుకాణాలు ఉదయం 8 గంటలకే తెరుస్తున్నారు. రాత్రి 12 గంటల వరకూ అమ్మకాలు జరుపుతున్నారు.

వాస్తవానికి వినియోగదారుడు దుకాణం వద్ద మద్యం బాటిల్‌ను కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాల్సి ఉంది. అయితే సిట్టింగులకు అనుమతి లేకపోయినప్పటికీ పలు దుకాణాల వద్ద మందు బాబులను కూర్చోబెట్టి విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారు. నిబంధనలను



అండతో సిట్టింగ్ రూములను నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది. పలు షాపుల్లో మద్యం లూజు విక్రయాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో మరోవైపు కల్తీ మద్యం అమ్ముతున్నారన్న ఆరోపణలు అనేక చోట్ల వినిపిస్తున్నాయి. కొన్ని మంచి బ్రాండ్లను కొనుగోలు చేస్తున్నప్పటికీ కల్తీ మయంగా ఉన్నాయని మందుబాబులు విమర్శిస్తున్నారు.

మామూళ్లు ఇలా...

మద్యం షాపులు టెండర్లు వేసే ప్రక్రియ నుంచి మొదలుకుని ప్రస్తుతం విక్రయాలు జరుగుతున్న తరుణంలో అధికారులు మామూళ్ల దండుకునే పనిలో నిమగ్నమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ జోక్యంతో కొన్నిచోట్ల అధికార పార్టీ నేతల అనుచరులు లైసెన్సులు పొందగా, చాలాచోట్ల కొత్తవారికి అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు లైసెన్స్ తగిలినందుకుగాను ఒక్కో షాపు నుంచి రూ.లక్ష వరకు వసూలు చేసినట్లు సమాచారం. అలాగే ఎంఎల్ఎస్ ఎన్నికలు, వివిధ ముఖ్యమైన రోజుల్లో డ్రై డేలు సందర్భంగా షాపు మూసి ఉన్నప్పటికీ తెర వెనుక నుంచి అమ్మకాలు జరుపుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. వీటిపై ఫిర్యాదులు వెళుతున్నా అధికారులు అటువైపు వెళ్లి మామూళ్లు తీసుకొచ్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక నెలనెలా క్రింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకూ ఎక్సైజ్ శాఖతోపాటు దానికి అనుబంధంగా పనిచేస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మామూళ్లు సమర్పించుకుంటున్నామని పేరు చెప్పేందుకు ఇష్టపడని కొందరు మద్యం వ్యాపారులు చెబుతున్నారు. ప్రతీ నెల క్రమం తప్పకుండా రూ.60 వేలు నుంచి రూ.70 వేల వరకు సంబంధిత శాఖ అధికారులు తీసుకెళుతున్నట్లుగా చెప్పుకొస్తున్నారు. వీరికే కాకుండా లాండ్ ఆర్డర్ పోలీసులు సైతం నెలకు రూ. 20 నుంచి రూ.30 వేలు వరకూ వసూలు చేసి తీసుకుని వెళుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం ఈసారి భారీగా కిస్తీ సొమ్ములు పెంచడంతోపాటు నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి మద్యం వ్యాపారాలు లాభసాటిగా లేవని, కానీ ప్రభుత్వ అధికారులకు ప్రతీ నెలా మామూళ్లు సమర్పించుకోవాల్సి వస్తుండడంపై పలువురు వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి బకాయిలు తక్షణం చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అల్లవరం

ఉపాధి హామీ లో వేతన బకాయిలు తక్షణం చెల్లించాలని వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పర్యటనలో భాగంగా శనివారం అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో ఉపాధికూలీలతో మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని అడిగిన వారందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టానికి ప్రమాదం ముంచుకొచ్చిందని బిజెపి ప్రభుత్వం ఈ పథకానికి నిధులు తగ్గించిందన్నారు. ఇక నుండి కూలీలు రెండుపూటలు పని చేయాలని, వేసవి వేతనం (సమ్మర్ అలవెన్స్) రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. కూలీలు పని కోరి పోకపోతే ఆ పని దినాలు రద్దు చేస్తామని చెబుతుందన్నారు. ప్రతి వారం కొలతలు తీసేటప్పుడు టెక్నికల్ అసిస్టెంట్లో ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని కొత్త నిబంధనలు పెట్టిందనన్నారు. ఈ పనులు ఒత్తిడితో కూలీలే మాకొద్దు బాబోయి అనేలా కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన కుట్రకు పాల్పడిందని వాపోయారు . అనేక ఏళ్లగా పోరాడి సాధించుకున్న చట్టం ఇది, ఇది మన హక్కు కనుక ఈ చట్టాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ పనులు చేస్తే కొలతల ప్రకారం వేతనాలు ఇస్తారు తప్ప రోజు కూలీ కాదనేది మనందరికి తెలుసు. ఎంత పని చేస్తే అంత కూలి. అయినా ఇప్పటికీ కొన్నిచోట్ల రూ.160 - రూ.170 మాత్రమే కూలి వచ్చే గ్రామాలు ఉన్నాయి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరరావు

న్నారు. 200 రోజులు పనులు రూ.600 వేతనం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఎండా కాలంలో నేల గట్టిగా ఉంటుంది. గునపం, గడ్డపార దిగదు. కానీ ఇప్పటి నుండి సమ్మర్ అలవెన్స్ రద్దు చేస్తున్నామని జిఒ ఇచ్చారన్నారు.. ఇది అన్యాయమని సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశ పెట్టాలి, ఉపాధి మేట్లకు రూ.ఐదు పారితోషికం అమలు చేయాలని, సెల్‌ఫోన్ ఎంజూరు చేయాలన్నారు. పనికోసం దరఖాస్తు చేసుకున్నవారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. వారం వారం పే సిప్ఫు ఇవ్వాలని, మంచినీరు ప్రభుత్వ సరఫరా చేయాలని, మెడికల్ కిట్లు పని ప్రదేశాల్లో ఉంచాలని, టెంట్లు పని ప్రదేశంలో వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పి. శివ, విజయలక్ష్మి, లక్ష్మీ కాంతం, లక్ష్మి, అల్లవరం మండల కార్యదర్శి పొలమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి చేయూత

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల అభ్యున్న తికి అన్ని విధాల చేయూత నందిస్తున్నాయని కలెక్టర్ ఆర్‌మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయిలో మత్స్యకారుల సేవ పథకంలో భాగంగా గంగపుత్రులకు వేట నిషేధ కాల భృతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేపల వేట నిషేధ కాలం ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 14 వరకు ఉందని తద్వారా జీవనాధారం కోల్పోతున్న జాలర్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 వేలు చొప్పున రెండు నెలలపాటు జీవనభృతిని అందించారన్నారు. వేట నిషేధిత సమయంలో మత్యకార కుటుంబాలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ఒక్కొక్క కుటుంబానికి రూ.20 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ఎంఎల్ఎ ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరా వు తదితరులు మాట్లాడారు. కార్యక్రమం లో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒ కె.మాధవి, మత్స్యశాఖ జెడి పివి.శ్రీనివాస రావు, మత్స్య కార నాయకుడు నాగిడి నాగేశ్వ రరావు, మాజీ ఎంఎల్ఎ వివేకానంద, ఎస్‌సి కార్పొ రేషన్ డైరెక్టర్ అశోక్, ఎఫ్‌డిఒ గోపాల కృష్ణ మత్స్య కార ప్రతినిధులు పాల్గొన్నారు.

మత్స్యకార భరోసా చెక్కు అందజేస్తున్న కలెక్టర్ తదితరులు

ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - కాట్రేనికోన

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పెనుమల్ల పంచాయతీ శివారు సావరంలోఅంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథులుగా అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. తదుపరిఅంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ నాయకులు కొలాటి సత్యం, నాగిడి నాగేశ్వర రావు, ఇసుకపట్ల వెంకటేశ్వర రావు, నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

రావులచెరువు మునిసిపల్ పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఈ కార్యమానికి డిఇఒ షేక్ సలీం బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యమంలో ఎస్ఎంసి ఛైర్మన్ మహేశ్వరరావు వార్డు కౌన్సిలర్ యన్నాబత్తుల పద్మ, హైస్కూల్ హెచ్ఎం బి.కామేశ్వ రరావు, వార్డు పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

28న మోడరన్ కళాశాలలో మోడల్ పాలిసెట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మోడరన్ అధినేత జివి.రావు

పట్టణంలో గల మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 28 న సోమవారం మోడల్ పాలిసెట్-2025 నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, నగదు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు మోడరన్ కళశాలకు వచ్చి నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. అలాగే ఏప్రిల్ 30న జరగబోయే ప్రభుత్వ పాలిసెట్ పరీక్షకు సన్నాహక పరీక్షగా మోడరన్ మోడల్ పాలిసెట్ ఉపయోగపడుతుందని రావు వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మునిపల్లికి చెందిన కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ నిమ్మకాయల గోపాలరావు కుటుంబాన్ని శనివారం పలువురు నాయకులు పరామర్శించారు. గోపాలరావు తండ్రి వీరాంజనేయులు ఇటీవల మృతి చెందారు. రామాంజనేయులు చిత్రపటానికి అమలాపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగ సతీష్,జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు, ఆర్‌డిఎస్.ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, మోటూరి కిరణ్, నిమ్మకాయల సాయి తదితరులు నివాళులు అర్పించారు.

ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - అల్లవరం

బోడసకుర్రు హౌసింగ్ కాలనీలో నూతనంగా రూ. 57.19 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి తో కలిసి శనివారం ప్రారంభించారు. ప్రతి ఇంటింటా తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం చేపట్టిందని ఎంఎల్ఎ అన్నారు. పలువురు గ్రామ సమస్యలను ఎంఎల్ఎ ఆనందరావు దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కెవి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా పలుచోట్ల ర్యాలీలు

ముమ్మిడివరంలో సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

పహల్గాంలో పర్యాటకులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడుల దాడికి నిరసనగా పలుచోట్ల అంబేద్కర్ కోనసీమజిల్లాలో శనివారం ర్యాలీలు నిర్వహించారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి జాతీయ రహదారి 216 పై స్థానిక బుద్ధ పార్కు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గ ప్రసాద్, కెవిపిఎస్ మండల నాయకుడు యలమంచిలి బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెట్టా శివ ప్రసాద్, నిమ్మకాయల వెంకటేష్, రమేష్, సురేష్, శివకుమార్,కాకి రాంబాబు, పలువురు పాల్గొన్నారు. **మామిడికుదురు:** పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో పి.గన్నవరం మూడు రోడ్ల కూడలిలో కూటమి నాయకులతో కలసి మానవహారంగా ఏర్పడి ఉగ్ర వాదాన్ని ఖండిస్తూ అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, నియోజకవర్గ టిడిపి కో కన్వినర్ డివివి.సత్యనారాయణ, జనసేన జిల్లా నాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు వరకు సిఐటియు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పా టు చేశారు. కార్యక్రమం లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, మండల కన్వీనర్ ఎం.దుర్గమ్మ, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యురాలు సుభాషిని, అంగన్‌వాడీ, ఆశ నాయకులు సూర్య కుమారి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరంలో ఎంఎల్ఎ గిడ్డి, కూటమి శ్రేణుల మానవహారం

రామచంద్రపురంలో సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం

నడకదారిని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రాజోలు

కాలినడకదారిని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి మూడుతూములు గ్రామానికి చెందిన కొందరు బాధితులు శనివారం రాజోలు కోర్టు కాంప్లెక్స్ నందు గల మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, లోక్ అదాలత్ జడ్జి ప్రమీలా రాణిని కలిసి ఫిర్యాదు చేశారు. ఇరుకుగా ఉన్న ఈ మార్గాన్ని కందికట్ల ప్రభు దాసు పహరీ నిర్మాణం కొరకు ఆక్రమి స్తుండుంగా, ఆయన మద్దత్తుదారుడు తాడి రాజబాబు అలియాస్ రాజు, అలాగే వివాదంలో ఉన్నప్పటికీ స్థానికులపై అక్ర సుతో నిర్మాణం చేస్తున్న తాపీ మేస్త్రి కోనపల్లి శామ్యేలు పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుచేసిన వారిలో గొల్లమందల రాజేష్, ఇంజేటి రూప, గొల్లమందల జ్యోతి, సరోజిని, ఇంజేటి రజని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం శివాలయం, మిసమ్మ ఆస్పత్రి పరిధిలలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసిలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

ఒఎన్‌జిసి సంస్థ ఓడలఎరేవు గ్రామంలో స్థానికులకు ఉద్యోగ అవకా శాలు కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఒఎన్‌జిసి లో ఉద్యోగ అవకా శాలు కల్పించాలని గ్రామస్తులు రిలే దీక్ష చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసు కుని శనివారం సిపిఎం జిల్లా కన్వినర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ పశ్చిమాల శివకు మార్ ఓడలరేవు గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలు చేస్తున్న రిలే దీక్షకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఒఎన్ జిసి సంస్థ గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా ఓడలరేవు ఒఎన్‌జిసి సంస్థ ద్వారా రూ.కోట్లు ప్రభుత్వ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ గ్రామాన్ని అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. గ్రామంలో రోడ్లు మౌలిక వసతులు కల్పించ లసిన బాధ్యత ఒఎన్‌జిసి సంస్థపై ఉందన్నారు. అంతేకాకుండా స్థానికులకు, యువతకు 70 శాతం ఒఎన్‌జిసి సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ఒఎన్‌జిసి సైట్ ప్రారంభం దశలో గ్రామాలకు కొన్ని హామీలు ఇచ్చారని హామీలు ఇప్పటికీ అమలు కాలేదని దీన్ని రాజ కీయ నాయకులు ఏ పార్టీ అధికారం లో ఉంటే వాళ్ల వ్యక్తిగతంగా లబ్ధి పొందడం తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయడం లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఒఎన్‌జిసి సంస్థతో మాట్లాడి గ్రామంలో మౌలిక వసతులు సిసి రోడ్లు, యువతకు ఉపాధి అవకా శాలు కల్పించేలా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రజలు చేస్తున్న ఉద్యమానికి ఎల్లవేళలా సహాయ సహకార అందిస్తామని అన్నారు.

దీక్షకు మద్దతు తెలుపుతున్న సిపిఎం నాయకులు

మే 5 నుంచి సంవిధాన్ బచావో ర్యాలీలు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎఐసిసి ఆదేశాల మేరకు మే 5 నుంచి 45 రోజులపాటు రాజ్యాంగాన్ని రక్షించాలని సంవిధాన్ బచావో ర్యాలీలు నిర్వహిస్తామని డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. పి.గన్నవరం నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నగరం నందు శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి మే నెల 4,5 తేదీల్లో రాష్ట్రమంతా ర్యాలీ చేస్తారని, మీ జిల్లాలలో కూడా జిల్లా స్థాయి ర్యాలీ, ప్రతి నియోజకవర్గంలో, మండలాలలో ర్యాలీ నిర్వహించాలని అన్నారు కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, మామిడికుదురు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ, చిట్టాల రామ జోగేశ్వర



ప్రసంగిస్తున్న డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు

రావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తుల సురేష్ బాబు, కొండేటి వెంకటేశ్వరరావు, వానరాశి దుర్గారావు, వానరాశి దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనేతాజీ అధినేత శ్రీనివాసరావుకు జనసేన నేతల పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

పరామర్శిస్తున్న జనసేన నేతలు

శ్రీనేతాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్ అధినేత తుమ్మ శ్రీనివాసరావును మండలంలోని మూలస్థానం అగ్రహారం తన తండ్రి నివాసం వద్ద శనివారం జనసేన నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శించారు. ఇటీవల శ్రీనివాసరావు తండ్రి తుమ్మ సత్య నారాయణ(75) గుండెపోటుతో మరణించారు. ఈ సందర్భంగా జనసేన ఇన్‌చార్జి శ్రీనివాస్ మాట్లాడుతూ తుమ్మ సత్యనారాయణ విద్యాపరంగా చేసిన సేవలు, నిర్విరామ కృషి, సమాజానికి అందించిన మార్గదర్శనం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలిచిపోతాయన్నారు. అనంతరం సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పించి, తమ ప్రగాఢ సంతాపాన్ని సత్యనారాయణ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. జనసేన నేత శ్రీనివాస్ వెంట సురపురెడ్డి సత్య, సలాది జయప్రకాష్ నారాయణ, నాగిరెడ్డి మహేష్, తదితరులు ఉన్నారు.

తాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయిచెరువు దేవీనగర్ లో తాగునీరు విద్యుత్ సమస్యను పరిష్కరించాలంటూ ఆ గ్రామస్తులు శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. తాము నివసించే ప్రాంతమంతా దళితులేనని దళితుల సమస్యను పరిష్కరించటం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి దూరంగా ఉన్న ఏటిమెరకలో వాటర్ ట్యాంక్ ఉందని అక్కడ నుంచి కుళాయి లా ద్వారా వస్తున్న తాగు నీరు సక్రమంగా అందడం లేదన్నారు. అలాగే గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే పట్టించుకునే వారు లేరన్నారు. సమస్యలపై ఎంపిడిఒ పిఆర్‌సి.రాజ్‌కుమార్, ఎలక్ట్రికల్ ఎఇ, శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి తిక్కిరెడ్డి రామకృష్ణలకు వారు వినతిపత్రాలు అందజేశారు. వినతి పత్రాలు అందజేసిన వారిలో గ్రామానికి చెందిన కొల్లు వెంకటరమణ, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, ఆనంద కుమార్, రాజు, సతీష్ తదితరులున్నారు.



పదిలో టాపర్లకు అభినందనలు

టెన్త్ ప్రతిభావంతులను సన్మానిస్తున్న పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబరచిన వారికి ప్రజాప్రతినిధులు తదితరులు శనివారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు.

పి.గన్నవరం: పది పరీక్షలలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు పి.గన్నవరం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం నందు శనివారం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ శాలువా కప్పి సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒలు కోన హెలీనా, సిహెచ్.వీరభద్రానందం తదితరులు పాల్గ

నేరాలు ఘోరాలు

కూటమిలో లుకలుకలు

యువకుని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక గణేష్ కాలనీకి చెందిన యువకుడు పిట్టా రాజేష్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానిక బ్రౌన్ పేటకు చెందిన కొందరు యువకుల ప్రవర్తనతో మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు యువకుని కుటుంబీకులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ రాత్రి 11 గంటల ప్రాంతంలో బహిర్భూమికి వెళ్లిన రాజేష్‌పై దాడి చేసినట్లు కుటుంబీకులు ఆరోపించారు. స్థానిక వార్డ్ కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ, స్థానిక నాయకులు కలిసి వివాదాన్ని సర్దుబాటు చేశారు. అయితే 25వ తేదీ రాత్రి జూనియర్ కళాశాల గ్రౌండ్లో డ్రింక్ బాటిల్లో గడ్డిమందు కలుపుకుని రాజేష్ తాగాడు. అనంతరం తాను గడ్డి మందు తాగినట్లు స్నేహితునికి ఫోన్ చేశాడు. దీంతో రాజేష్‌ను కుటుంబీకులు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం మెడికోవర్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదుతో శుక్రవారం రాత్రి స్థానిక పోలీసులు రాజేష్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, దీనిపై దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

ఉపాధి కూలీలకు గాయాలు

ప్రజాశక్తి - కొత్తపేట

ఉపాధి కూలీలు వెళుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొని సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ సురేంద్ర తెలిపారు. మండల పరిధిలోని ఆవిడి శివారు చెప్పిడివారిపాలెం గ్రామం నుంచి పలువురు ఉపాధి కూలీలు పని నిమిత్తం వెళ్లారు. మార్గమధ్యలో చప్పిడివారిపాలెం హైస్కూల్ మలుపు తిరుగుచుండగా ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు కూలీలు గాయపడ్డారు. వీరిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కొత్తపేట

నిబంధనలకు విరుద్ధంగా మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్న వ్యక్తి నుంచి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ. జి .సురేంద్ర తెలిపారు. శనివారం వానపల్లి శివారు రామ్మోహనరావుపేటలో కుంచె రమేష్ మద్యం అమ్ముతుండగా పోలీసులు దాడి చేశారు. అదే సమయంలో పోలీసులను చూసి ఆ వ్యక్తి పరారయ్యాడు. ఘటనా స్థలంలో రూ.20 వేల నగదు, 110 బాటిల్స్ అమ్మిన సొమ్ము రూ.6270 ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో అడిషనల్ ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం నెలటూరు గ్రామానికి చెందిన 17 ఏళ్ల యువతి ఆమె ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా శుక్రవారం వెళ్ళిపోయినట్లు, ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో యువతి తల్లి వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

28 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 28 సోమవారం నుంచి జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ పాలకురాలు డి.శివకుమార్ తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ శాఖ గ్రంథాలయంలో పుస్తక పఠనం ద్వారా విద్యార్థులను విద్యావంతులు చేసేందుకు వేసవి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఈనెల 28 నుంచి జూన్ 6 వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ముమ్మిడివరం బార్ ప్రెసిడెంట్‌గా నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా వడ్డీ నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. స్థానిక కోర్టు ప్రాంగణంలోని బార్ చాంబర్ లో శనివారం కాశి సింహాద్రి వర్య ఎన్నికల అధికారిగా, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా రామాయణం మనేశ్వర రావు లు వ్యవహరించారు. ప్రెసిడెంట్ గా వడ్డీ నాగేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్‌గా గోనమండ వెంకటేశ్వర రావు, సెక్రటరీ గా మట్టపర్తి వెంకటేశ్వర రావు, ట్రెజరర్‌గా తిల్లపూడి అర్జున రావు, జాయింట్ సెక్రటరీ గా మూడే వెంకట్రావ్, లైబ్రరియన్ గా గంటి శ్రీధర్ బాబు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

అనధికార వెంచర్లపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీలో వెలుస్తున్న అనాధికార వెంచర్ల పై చట్టపరమైన చర్యలు ఇసుకోవాలని కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. నగర పంచాయతీ కౌన్సిల్ హాలు నందు శనివారం చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగినది. తోలుత 16 అంశాలతో కూడిన అజెండా , 9 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను ప్రవేశపెట్టిన పలు అంశాలపై చర్చించారు.

నిత్యాన్నదానానికి విరాళాల అందజేత

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కుపసర్లపూడికి చెందిన ఆకుల స్వామి నాయుడు పద్మ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించి రూ రూ.30,044, హైదరాబాద్ వాసులు శివ పరమశెట్టి కుటుంబ సభ్యులు అన్నదానట్రస్ట్ కురూ రూ.11,116 లు సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు శనివారం తెలిపారు

దొంతికుర్రు మహిళ గిన్నిస్ ధ్రువ పత్రం

ప్రజాశక్తి - కాట్రేనికోన

గిన్నిస్ ధ్రువపత్రంతో దివ్య

కీబోర్డ్ ప్రదర్శనలో దొంతి కుర్రుకు చెందిన ఓ మహిళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి ధ్రువపత్రం అందుకున్నారు. విజయవాడలో హలేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో గత ఏడాది ఆన్లైన్ వేదికగా నిర్వహించిన ప్రపంచ స్థాయి కీబోర్డు సంగీత ప్రదర్శనలో దొంతి కుర్రు కు చెందిన సంసాని దివ్య స్వరూప పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో 18 దేశాలకు చెందిన 1046 మంది పాల్గొని కీబోర్డ్ లో తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ రికార్డులో చోటు దక్కడంతో పాల్గొన్న భాగస్వాములు అందరికీ గిన్నిస్ ధ్రువపత్రాలు వచ్చా యి. విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హలేలు సంగీత పాఠశాల ప్రతినిధులు శనివారం దివ్య స్వరూప కు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ను అందించారు.

వాడపల్లికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న స్వామి వారి ఆలయంలో శనివారం శని యాత్రికులు పోటీత్తారు. యాత్రికులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పర్యవేక్షించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కూటమిలో లుకలుకలు మరోసారి బహిర్గతం అయ్యాయి. పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ సారధ్యం వహిస్తున్న నిడదవోలు నియోజకవర్గం అసంతృప్తులకు వేదికైంది. నిడదవోలు మున్సిపాలిటీలో తాజాగా జనసేన జెండా ఎగుర వేసిన విషయం విధితమే. పూర్వపు కొవ్వూరు నియోజకవర్గంలో వేదికైనా ఈ నియోజక వర్గం టిడిపి శ్రేణులకు కంచుకోటలా విరాజిల్లింది. కూటమి పొత్తులో భాగంగా గత ఎన్నికల్లో జనసేన చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఎటువంటి శషభిషలు లేకుండా జనసేన గెలుపుకోసం కృషి చేశారు. కందుల దుర్గేష్ స్థానికేతరుడైనప్పటికీ శేషారావు అంతా తానై నడిపించారు. కూటమి అభ్యర్థిని గెలిపించారు. ఎన్నికల అనంతరం మంత్రి వర్గ ఏర్పాటులో భాగంగా ఎంఎల్ఎ కందుల దుర్గేష్‌కు అదృష్టం వరించింది. పర్యాటక శాఖా మంత్రిగా అవకాశం లభించింది. అప్పటి నుంచి జనసేన నాయకుల దూకుడు పెరిగింది. మంత్రి దుర్గేష్ సైతం వారికి అడ్డుకట్ట వేయకపోవటంతో టిడిపి శ్రేణుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుని ప్రస్తుతం పంచాయతీ రచ్చకెక్కింది. ఈ పంచాయతీ తాజాగా మంత్రి నిమ్మల రామానాయుడు వద్దకు చేరింది. ఇరు వర్గాలను కలుపుకుని చర్చలు జరిపి రాజీ ప్రయత్నం చేశారు. అయితే ఏ మేరకు ఫలితాలు వస్తాయో వేచి చూడాల్సి ఉంది.

నత్తనడకన ధాన్యం కొనుగోలు

ఉమ్మడి జిల్లాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. కొనుగోలు కేంద్రాలు ఈ ఏడాది ఆలస్యంగా ప్రారంభించిన విషయం విధితమే. రైతుసేవా కేంద్రాలలో సమస్యలు వెంటాడుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో పాటు గన్నీ బ్యాగులు అందుబాటులో లేకపోవటం అవరోధంగా మారింది. మరోవైపు కౌలు రైతులను సిసిఆర్సి కార్డుల సమస్య వెంటాడుతోంది. ఫలితంగా కొనుగోలు కేంద్రాల మెట్లు ఎక్కలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు అక్కడక్కడా కురుస్తున్న వర్షాలు గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. రైతన్నల గుండెల్లో రైళ్ల పరిగెట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దళారులను ఆశ్రయించక తప్పడంలేదు.

ధారెత్తిస్తున్న ఎండలు

భానుని ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండలు ధారెత్తిస్తున్నాయి. జిల్లాలో సరాసరి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు చేరాయి. దీంతో మధ్యాహ్నం ప్రజలు బయటకు వచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ప్రధాన కూడళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. చలివేంద్రాలు ఏర్పాటు చేయటంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు వెనుకపడ్డాయి. దీంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపి ప్రజారోగ్యం కాపాడాల్సిన బాధ్యతను తీసుకోవాలి.

అడ్మిషన్ల దందా షురూ

విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలలో అడ్మిషన్ల దందా మొదలైంది. ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా తూట్లు పడుతున్నాయి. ఎల్‌కేజీ విద్యార్థికి కనీసంగా రూ.20,000 ఫీజులు వసూలు చేయటంతో పాటు పుస్తకాలు, బస్‌ఛార్జీల పేరుతో మరో రూ.10,000 యథేచ్ఛగా యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. పదో తరగతి చదివించాలంటే పారశాలల స్థాయిని బట్టి రూ.50,000 నుంచి రూ.1,00,000 వెచ్చించక తప్పడం లేదు. ఇంటర్మీడియెట్ ఫీజులు సైతం ఆకాశాన్ని

తాకుతున్నాయి. నీట్, టార్గెట్ ఐఐటి తదితర పేర్లతో రూ.1,00,000 నుంచి రూ.1.50,000 చొప్పున వసూళ్లు జరుగుతోంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి ఈ దోపిడీని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ సత్యనారాయణ

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం పరిధిలో దత్తత దేవాలయమైన శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి(శివాలయం) దేవస్థానం స్థలంలో నూతన ఆలయం నుంచి పాత దేవాలయానికి వెళ్లే సిసి రోడ్డు నిర్మాణపనులకు శనివారం పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేసినారు ఆయన మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, జనసేన నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, పి.గన్నవరం టిడిపి కోకన్వీనర్ డివివి.సత్య నారాయణ, మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, జనసేన అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజు, జనసేన వీర మహిళ పెనుమాల లక్ష్మి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME OF FATHER

My Old Name with my Father's name as SALADI LAKSHMI NAGA LAHARI, D/o. SALADI SATYA SURYA PRAKASH, My New name and changed my father's name as SALADI LAKSHMI NAGA LAHARI, D/o. SALADI TIRUPATHI VENKATA SATYA SURYA PRAKASA RAO. My Father died on 02-12-2024. Hence Iam giving this publication for change of name of my father's since today onwards he is calling as **"SALADI TIRUPATHI VENKATA SATYA SURYA PRAKASA RAO"**

SALADI LAKSHMI NAGA LAHARI
D.No. 76-4-32/4, Gandhipuram-2, Rajamahendravaram Urban E.G.Dist., Cell: 94930 51134

లింకు దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా (ప్రస్తుతం), కాకినాడ అర్బన్ మండలం, సిద్ధార్థ నగర్, రోడ్ నెం.3, JNTUK Backside డో.నెం. 70-14-29/1రు కాపురస్తులు పెనుమల్లు వెంకట్రావు గారి భార్య **పెనుమల్లు వెంకట సూర్యనారాయణ** గారు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా ఆస్తికి సంబంధించి దినాంక 18-06-2015వ తేదీన యు.కొత్తపల్లి మండలం, నాగులాపల్లి గ్రామ కాపరస్తులు చితపల్లి చిట్టబ్బాయి గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.3374/2015 (SRO పిఠాపురం) గల దస్తావేజునకు సంబంధించిన లింకు దస్తావేజు దినాంక 22-07-1993వ తేదీ గల దస్తావేజు నెం. **2282/1993** (SRO పిఠాపురం)ను జిరాక్స్ నిమిత్తం దినాంక 19-04-2025వ తేదీన కాకినాడ, సిద్ధార్థనగర్‌లో ఉంటున్న ఇంటి నుండి సర్వర్ సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది.

కావున పైన తెల్పిన లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసునకు తెలియజేయగలరు.

పెనుమల్లు వెంకట సూర్యనారాయణ
W/o. వెంకట్రావు, డో.నెం.70-14-29/1
సిద్ధార్థ నగర్, కాకినాడ - 533 003
సెల్: 9493190971

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామం, డోరు నెం. 3-220రు కాపురస్తులు గంగాపాత్రుని లేటు వెంకట్రావు గారి కుమారుడు గంగాపాత్రుని శివరామకృష్ణారావు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్టుకు సంబంధించి **Previous File No: VSPW00557790** గల పాస్‌పోర్టును దినాంక 20-4-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి కాకినాడ పెద్ద మార్కెట్‌లో గల సాయిబాబ గుడి దగ్గరలో గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీయించుటకు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఈ పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

గంగాపాత్రుని శివరామకృష్ణారావు
S/o. (లేటు) వెంకట్రావు,
డోర్ నెం. 3-220
రామేశ్వరం గ్రామం, పెదపూడి మండలం
కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్,
సెల్: 9848620519

దస్తావేజు పడిపోయినది

బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కేశనకుర్రు మండలం, ఐ.పోలవరం గ్రామ చెందిన శ్రీవత్సవాయి సుభద్ర దేవి, W/o. వల్లి సూర్యనారాయణ వర్మ అను నేను రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామంలో కె.ఎస్.ఆర్. కాంప్లెక్స్, మానస రెడ్డి టవర్స్, డోరు నెం.8-1243 ఇంట్లో నివాసం ఉంటున్నాను. దినాంక 25-04-2025వ తేదీన నా స్వాధీనములో గల భూమికి గల దస్తావేజు ఒరిజినల్ జిరాక్సు తీయించుటకు రావులపాలెం సెంటరుకు వెళ్ళే సరికి నా ఒరిజినల్ దస్తావేజు గల బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. దస్తావేజు నెం.446/1980 రిజిస్టర్ అయి ఉంది. సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగ్ కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్ కు తెలుపగలరు.

శ్రీవత్సవాయి వెంకట సుభద్ర దేవి,
కె ఎస్ ఆర్ కాంప్లెక్స్, మానస రెడ్డి టవర్స్
డోర్ నెంబరు 8-1243, ఫోన్ 7013527960

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం 12వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 230/2023
ఓ.ఎస్. నెం. 33/2016

బిట్వీన్:
యర్రా పద్మావతి ...పిటీషనర్/వాది
మరియు
చింతకాయల వెంకట్రామయ్య (డ్రైడ్) వగైరాలు ...రెస్పాండెంట్స్

ఆర్-12: చింతకాయల రామలక్ష్మి, భర్త: లేటు సత్యనారాయణ మూర్తి, వయస్సు 50 సం॥లు, హిందూ గృహిణి, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-13: చింతకాయల కె.ఎన్.ఎల్. సన్యాసి పాత్రుడు అనే సందీప్, S/o. లేటు సత్యనారాయణ మూర్తి, హిందూ వ్యవసాయం, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ప్రకటన

పై నెంబరు పిటీషనులో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక నిరాకరించినందున సదరు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-04-2025వ తేదీన** వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 ని॥లకు** హాజరు అయి & మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నచో తెలియజేసుకొనవలెను, లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

వాయిదా తేది: 28-04-2025

శ్రీ కోర్టు వారి అనుమతితో
సలుగు కృష్ణ శేఖర్, అడ్వకేట్
లింగాలతోటకాలనీ, పాయకరావుపేట
అనకాపల్లి జిల్లా, సెల్ నెం. 9848354568

గ్రామపంచాయతీ కార్యాలయము, రౌతులపూడి

ర.క. నెం.1/2025 **టెండరు నోటీసు**

రౌతులపూడి మండలం, రౌతులపూడి గ్రామపంచాయతీకి 2025-2026 సం॥మునకు ఈ దిగువ సేవలు వినియోగంనకు సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు 28-04-2025వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును.

టెండరు షెడ్యూలు

వ.నెం	పని వివరములు	ధరావత్తు రూ.
01	గ్రామపంచాయతీ పారిశుద్ధ్యపు సేవలు - 08	500-00
02	గ్రామపంచాయతీ పారిశుద్ధ్యపు డ్రైవరు - 01	500-00
03	గ్రామపంచాయతీ బోరు వెల్ ఆపరేటర్ - 01	500-00
04	గ్రామపంచాయతీ వీధి దీపములు రిపేర్లు అండ్ ఆపరేటర్ - 01	500-00
05	గ్రామపంచాయతీ సబార్డునేటరు - 01	500-00
06	గ్రామపంచాయతీ పారిశుద్ధ్యం శానిటేషన్ మేస్త్రీ - 01	500-00
07	గ్రామపంచాయతీకి అవసరమగు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్, హైపోక్లోరైడ్, ఫినాయిల్ మరియు పారిశుద్ధ్యం పనిముట్లు వగైరా సరఫరా చేయుటకు	500-00
08	గ్రామపంచాయతీకి అవసరమగు మంచినీటి సరఫరా మరియు హెండ్ బోర్లు సామాగ్రి సరఫరా	500-00
09	గ్రామపంచాయతీకి అవసరమగు వీధి లైట్లు విడిభాగములు మరియు LED లైట్లు ఫిట్టింగ్సు వగైరా సరఫరా	-500-00

సం/- **శ్రీమతి కఠారి అర్జమ్మ**
సర్పంచ్, గ్రామపంచాయతీ, రౌతులపూడి మండలం

సం/- **సిహెచ్.శ్రీరామచంద్రమూర్తి**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ రౌతులపూడి, రౌతులపూడి మండలం

దస్తావేజులు పోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, జొన్నాడ గ్రామం కాపురస్తులు చిటికిన ఆదినారాయణ, S/o. రామస్వామి అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా ఆస్తికి సంబంధించిన **దస్తావేజు నెం. 51/2010** ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిష్ట్రీ కాబడిన దానపట్టా దస్తావేజు దినాంక 20-4-2025వ తేదీన నా యింటి నుండి జొన్నాడ సెంటర్‌కు జిరాక్సు కొరకు వెళ్ళుచుండగా మార్గ మధ్యములో పడిపోయినది. కనుక యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

చిటికిన ఆదినారాయణ S/o. రామస్వామి
డోరు నెం. 3-116, మెయిన్‌రోడ్డు, జొన్నాడ
ఆలమూరు మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9490608498, 9177833467

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: ఒంగోలు.
IA NO.584/2024
IN
OS NO.35/2022

చింతాడ గిరినాధ్ .....వాది /పిటిషనర్
వర్సెస్
జొన్నలగడ్డ (చింతాడ) అనురాధ & మరికొందరు
.....ప్రతివాదులు /రెప్పాండెంట్స్

To
R6) చింతాడ రుద్రప్రకాష్,
తండ్రి గిరినాధ్, డోర్ నెం.8-4-11,
తిరుమలరావు స్ట్రీట్, గాంధీనగర్,
కాకినాడ- 533004, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మీ తండ్రిగారైన చింతాడ గిరినాధ్ గారు మరణించినారు. చింతాడ నాగమల్లేశ్వరి గారు మిమ్మల్ని వారసులుగా చేర్చుమని పిటిషన్స్ వేసియున్నారు. గౌరవ కోర్టువారు ఐ.ఎ.నెం.584/2024 మీనోటీసు నిమిత్తం తేది. 01-05-2025 కు వాయిదా వేసియున్నారు. కావున పైనెంబరు దావా విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పైకోర్టువారి ఎదుట ఉదయం గం.10-30ని.లకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు, లేనియెడల మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 01-05-2025 **ఇట్లు**
కె.వి.రామాంజనేయులు,యం.కాం, బి.యల్.,
న్యాయవాది,
మొదటి అంతస్తు, గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్ నెంబర్ 9346422595.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: ఒంగోలు.
IA NO.583/2024
IN
OS NO. 35/2022

చింతాడ గిరినాధ్ .....వాది /పిటిషనర్
వర్సెస్
జొన్నలగడ్డ (చింతాడ) అనురాధ & మరికొందరు
.....ప్రతివాదులు /రెప్పాండెంట్స్

To
R6) చింతాడ రుద్రప్రకాష్,
తండ్రి గిరినాధ్, డోర్ నెం.8-4-11,
తిరుమలరావు స్ట్రీట్, గాంధీనగర్,
కాకినాడ - 533004, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మీ తండ్రిగారైన చింతాడ గిరినాధ్ గారు మరణించినారు. చింతాడ నాగమల్లేశ్వరి గారు మిమ్మల్ని వారసులుగా చేర్చుమని పిటిషన్స్ వేసియున్నారు. గౌరవ కోర్టువారు ఐ.ఎ.నెం.583/2024 మీనోటీసు నిమిత్తం తేది. 01-05-2025నకు వాయిదా వేసియున్నారు. కావున పై నెంబరు దావా విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట ఉదయం గం.10-30నిఎఎలకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు, లేనియెడల మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 01-05-2025 **ఇట్లు**
కె.వి.రామాంజనేయులు,యం.కాం, బి.యల్.,
న్యాయవాది,
మొదటి అంతస్తు, గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.
సెల్ నెంబర్ 9346422595.

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం 12వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం.699/2023
ఓ.ఎస్. నెం. 33/2016

బిట్వీన్:
యర్రా పద్మావతి ...పిటీషనర్/వాది
మరియు
చింతకాయల వెంకట్రామయ్య (డ్రైడ్) వగైరాలు ...రెస్పాండెంట్స్

ఆర్-14: చింతకాయల పాపయమ్మ, భర్త: లేటు శ్రీరామ మూర్తి, వయస్సు 77 సం॥లు, హిందూ గృహిణి, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-16: చింతకాయల వెంకట రాజేశ్వరి, భర్త: లేటు వెంకన్న పాత్రుడు, వయస్సు 54 సం॥లు హిందూ గృహిణి, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-17: చింతకాయల వెంకట ఫణి, తండ్రి: లేటు వెంకన్న పాత్రుడు, వయస్సు 30 సం॥లు హిందూ వ్యవసాయం, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ఆర్-18: చింతకాయల వెంకట గంగా వికాష్, తండ్రి లేటు వెంకన్న పాత్రుడు, వయస్సు 28 సం॥లు హిందూ వ్యవసాయం, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ప్రకటన

పై నెంబరు పిటీషనులో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక నిరాకరించినందున సదరు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-04-2025వ తేదీన** వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 ని॥లకు** హాజరు అయి &, మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నచో తెలియజేసు కొనవలెను, లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

వాయిదా తేది: 28-04-2025

శ్రీ కోర్టు వారి అనుమతితో
**సలుగు కృష్ణ శేఖర